సమన్వయంతో పని చేయాలి

- సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి
- అదనపు కలెక్టర్ బీఎస్ లత
- కథలాపూర్, కోరుట్ల మండలాల్లో సర్వే పరిశీలన

కథలాపూర్: దుంపేటలో దరఖాస్తుదారుల జాబితాను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ బీ ఎస్ లత

కథలాపూర్/కోరుట్ల రూరల్, జనవరి 16: వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత సూచించారు. కథలాపూర్ మండలం దుంపేట, పోసానిపేట, కోరుట్ల మండలం సంగెం గ్రామాల్లో గురువారం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా పథకాల దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో అధికారులు చేపట్టిన సర్వేను ఆమె పరిశీలించారు. ఆయా గ్రామాల్లో పలువురు దరఖాస్తుదారుల ఇండ్లకు వెళ్లి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బీఎస్ లత మాట్లాడుతూ, పైరవీలకు తావులేకుండా సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి గ్రామసభల్లో ఆమోదించాలన్నారు. లబ్ధిదారుల తుది జాబితాలను ఈనెల 25లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జీవాకర్ రెడ్డి, మండల ప్రత్యేకాధికారి మదన్‌మోహన్, తహసీల్దార్ వినోద్, ఎంపీడీవోలు శంకర్, రామకృష్ణ, ఏవోలు యోగితా, నాగమణి, ఆర్ఐలు నాగేశ్, రాజేందర్‌రావు, ఏఈవో శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించాలి

మేడిపల్లి, జనవరి 16 : రైతు భరోసా సర్వేలో సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత సూచించారు. మేడిపల్లిలో పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ అధికారులు చేపట్టిన రైతు భరోసా సర్వేను ఆమె పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్‌రెడ్డి, తహసీల్దార్ వసంత, ఏవో షాహిద్ అలీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్వే పకడ్బందీగా చేపట్టాలి

- డీఆర్డీవో రఘువరణ్
- గ్రామాల్లో ప్రభుత్వ పథకాలకు అర్హుల ఎంపిక సర్వే, నర్సరీల పరిశీలన

మెట్‌పల్లి రూరల్: వెల్లుల్లలో సర్వేను పరిశీలిస్తున్న డీఆర్డీవో రఘువరణ్

ఇబ్రహీంపట్నం/మెట్‌పల్లి రూరల్, జనవరి 16: ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల కోసం అర్హుల ఎంపిక సర్వే పకడ్బందీగా చేపట్టాలని డీఆర్డీవో, మండల ప్రత్యేకాధికారి రఘువరణ్ అధికారులకు సూచించారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు వర్షకొండ, మెట్‌పల్లి మండలం వెల్లుల్ల, బండలింగాపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం అర్హుల ఎంపికకు అధికారులు చేపట్టిన సర్వేను గురువారం ఆయన పరిశీలించారు. ఆయా చోట్ల డీఆర్డీవో మాట్లాడుతూ, సర్వే పొరపాట్లు లేకుండా చేపట్టాలని సూచించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా రెండు పూటలా నీళ్లు పట్టాలని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట ఎంపీడీవోలు చంద్రశేఖర్, మహేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నారాయణ, భూమేశ్వర్, ఫీల్డ్ అసిస్టెంట్ అంజయ్య, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులున్నారు.

ఇబ్రహీంపట్నం, జనవరి 16: మండల కేంద్రంలో సాగుకు యోగ్యం కాని భూములను గురువారం డీఆర్డీవో, మండల ప్రత్యేకాధికారి రఘువరణ్, మండల వ్యవసాయాధికారి రాజ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో మాట్లాడుతూ, ప్రభుత్వాదేశాల మేరకు మండల కేంద్రంలో ప్లాట్లుగా మార్చిన, మైనింగ్, పరిశ్రమలు నెలకొల్పిన భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు, గుట్టలు, కొండలు వంటి పట్టా ఉన్న భూములను గుర్తిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ మండలంలో ఈనెల 19వ తేదీ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. వారి వెంట ఎంపీడీవో చంద్రశేఖర్, ఏఈవో వినోద్, తదితరులున్నారు.

మండలాధ్యక్షుడిగా రంజిత్

కథలాపూర్, జనవరి 16: ఆల్ ఇండియా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడిగా పోసానిపేట గ్రామానికి చెందిన ఆకుల రంజిత్‌ను నియమిస్తూ సంఘం రాష్ట్ర కార్యదర్శి రెండ్ల లచ్చయ్య గురువారం నియామక పత్రాలు అందజేశారు. కథలాపూర్‌లో సంఘం ముఖ్యనాయకులు సమావేశమయ్యారు. మండల ప్రధాన కార్యదర్శిగా తాండ్రాల గ్రామానికి చెందిన కాలు రాజేశ్‌ను నియమించారు. కాగా, తమ నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షుడు కొత్త విజయభాస్కర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, కార్యదర్శి లచ్చయ్యకు రంజిత్, రాజేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

రంజిత్‌కు నియామక పత్రం అందజేస్తున్న రాష్ట్ర కార్యదర్శి లచ్చయ్య

నేడు టెండర్ల ప్రక్రియ

సారంగాపూర్, జనవరి 16: బీర్‌పూర్ మండలంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఫిబ్రవరిలో నిర్వహించే జాతర బ్రహ్మోత్సవాల్లో దుకాణాల ఏర్పాటు కోసం ఆలయ ఆవరణలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు టెండర్ల ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల వారు టెండర్ల ప్రక్రియలో పాల్గొనాలని కోరారు.

20న వేలం పాట

సారంగాపూర్, జనవరి 16: మండలంలోని పెంబట్ల దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో దుకాణాల ఏర్పాటుకు ఈనెల 20న మధ్యాహ్నం 12.30 గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో అనూష గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా జరిగే జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ ఆవరణలో కొబ్బరికాయలు, బెల్లం, పూజా సామగ్రి, పూలు, పూల దండలు, పండ్లు అమ్ముకునే హక్కు, పాదరక్షలు భద్రపరిచే హక్కు, ఆటబొమ్మలు, గాజులు అమ్ముకునే హక్కు కోసం బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలం పాట దక్కించుకున్న వారు ఫిబ్రవరి ఒకటి నుంచి జనవరి 31, 2026 వరకు దుకాణాలు నిర్వహించుకునే హక్కు ఉంటుందన్నారు. ఆసక్తి గల వారు బహిరంగ వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

మల్లాపూర్, జనవరి 16: మండల కేంద్రం శివారులోని దుబ్బగట్టు ప్రాంతంలో శారదమందిరం రాజేశ్ (50) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ రాజు గురువారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కేరళ రాష్ట్రం అలప్పి జిల్లా తగ్గడి గ్రామానికి చెందిన రాజేశ్ ఆరేళ్లుగా మండల కేంద్రంలో నివాసం ఉంటూ కొత్తదాంరాజ్‌పల్లిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో టీచర్‌గా పని చేస్తున్నాడు. కాగా, వ్యక్తిగత కారణాలతో జీవితంపై విరక్తి చెందిన రాజేశ్ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రాజేశ్ బంధువు అనిల్‌సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సర్వే సక్రమంగా చేపట్టాలి

మల్లాపూర్, జనవరి 16: గ్రామాల్లో రైతు భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హుల ఎంపిక సర్వే సక్రమంగా చేపట్టాలని ఆర్డీవో శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులకు అర్హుల ఎంపిక కోసం గురువారం అధికారులు చేపట్టిన సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వ పథకాల మంజూరు కోసం లబ్ధిదారుల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. తహసీల్దార్ వీర్‌సింగ్, ఏవో లావణ్య, ఆర్ఐలు సురేశ్, రాజేశ్, ఏఈవో గజానంద్, ఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్వచ్ఛ పట్టణంగా నిలిపేందుకు సహకరించాలి

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి, జనవరి 16: మెట్‌పల్లిని స్వచ్ఛ పట్టణంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ ప్రజలను కోరారు. పట్టణంలోని పలు వార్డుల్లో గురువారం ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టగా, ఆయన పరిశీలించారు. మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, డ్రైనేజీల నుంచి తొలగించిన చెత్తను ట్రాక్టర్ల ద్వారా తరలించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలు తమ ఇండ్లల్లోని తడి, పొడి చెత్తను వేరుచేసి ఇంటి ముందుకు వచ్చే మున్సిపల్ ట్రాలీ ఆటోలకు అందించాలన్నారు. చెత్తను డ్రైనేజీలు, రోడ్లపై వేయవద్దని కోరారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ వెంకటలక్ష్మి, ఏఈ విష్ణు, ముజీబ్ తదితరులున్నారు.

నూతన నియామకం

మెట్‌పల్లి, జనవరి 16: ఐఎంఏ మెట్‌పల్లి పట్టణ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డాక్టర్ గంగాసాగర్, ఉపాధ్యక్షుడిగా డాక్టర్ అమరేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ రవి, సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ రమేశ్ రెడ్డి, కోశాధికారిగా డాక్టర్ నిర్మల్‌రెడ్డి, మహిళా ప్రతినిధిగా డాక్టర్ రాజ్యలక్ష్మి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా జాకబ్‌కిరణ్, కేంద్ర కమిటీ సభ్యులుగా డాక్టర్ త్రిలోక్, కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ రాజేశ్వర్, డాక్టర్ సాయి కృష్ణ, డాక్టర్ సాగర్‌పటేల్, డాక్టర్ సదానందం ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని ఐఎంఏ సభ్యులు అభినందించారు.

అధ్వానం.. వైకుంఠధామం

వైకుంఠధామంలో పెరిగిన పిచ్చిమొక్కలు

మెట్‌పల్లి మండలం పెద్దాపూర్‌లోని పెద్దవాగు ఒడ్డున బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వైకుంఠధామం నిర్మించారు. ప్రస్తుతం వైకుంఠధామం నిర్వహణను పట్టించుకోకపోవడంతో అధ్వానంగా మారింది. చెత్తాచెదారం పేరుకుపోయి, పిచ్చిమొక్కలు పెరిగాయి. పంచాయతీ అధికారులు స్పందించి వైకుంఠధామం శుభ్రం చేయించి, సదుపాయాలు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. –మెట్‌పల్లి రూరల్, జనవరి 16

మాట్లాడుతున్న డీటీవో శ్రీనివాస్

రోడ్డు భద్రత మాసోత్సవాలు

జగిత్యాల, జనవరి 16: జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తాలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణకు హెల్మెట్ ఆవశ్యకతపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంవీఐలు రామారావు, అభిలాష్, ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత, జిల్లా ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్ అధ్యక్షుడు మాదాడి సుధాకర్ రావు, జగిత్యాల ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్, జగిత్యాల డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తస్లీమొద్దీన్, ట్రాఫిక్ సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రాగుల పరశురాం గౌడ్, ఎములవాడ మహిపాల్, పలిగిరి రాజేందర్, ప్రవీణ్, రమేశ్, పోచయ్య, అశోక్, రాజ్ కుమార్, ప్రకాశ్, రమ్య, రాజేశ్వరీ పాల్గొన్నారు.

ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం



ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల, జనవరి 16: జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జిల్లా ఫొటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. జగిత్యాలకు చెందిన ఫొటోగ్రాఫర్ తుర్పాటి శంకర్ ఇటీవల మృతి చెందగా, రాష్ట్ర అసోసియేషన్ తరపున బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా రూ. లక్షా 60 వేలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్‌పర్సన్‌ను కార్యవర్గ సభ్యులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిషన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కస్తూరి రాకేశ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వేముల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్, ప్రధాన కార్యదర్శి గొడ్డండ్ల శ్రీనివాస్, కోశాధికారి అంగరి వంశీకృష్ణ, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్: విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు

క్రికెట్ పోటీలు

సారంగాపూర్, జనవరి 16: బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామంలో సంక్రాంతి ప్రీమియర్ లీగ్ క్రికెట్‌లో భాగంగా గురువారం ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. ఈ మ్యచ్‌లో కాకా టీం విజేతగా నిలువగా హెల్పింగ్ హ్యాండ్స్ టీం రన్నర్‌గా నిలిచారు. విజేతలకు మాజీ ప్రజాప్రతినిధులు నల్ల మైపాల్ రెడ్డి, ఎలగందుల లక్ష్మి, సింగిల్ విండో చైర్మన్ నవీన్ రావు, ఎలగందుల అనిల్ కుమార్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు తుపాకుల తిరుపతి, చల్ల లక్ష్మణ్, మధు, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, జనవరి 16: మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలో మకర సంక్రాంతిని పురస్కరించుకొని ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. శివాజీ క్రికెట్ టీం విన్నర్‌గా, అంబేద్కర్ టీం రన్నర్‌గా నిలిచింది. విజేత జట్లకు మాజీ సర్పంచులు గుగ్గిల్ల తుక్కారాంగౌడ్, పల్లి తుక్కయ్య, ఎనుగందుల సత్యనారాయణగౌడ్, వీడీసీ అధ్యక్షుడు శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుగ్గిల్ల సురేశ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, జాఫర్, పంచాయతీ కార్యదర్శి పృథ్వీ, క్రీడాకారులు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో ప్రమోద్‌కుమార్

అసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పించాలి

పెగడపల్లి, జనవరి 16: అసంక్రమిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం ఆయన పెగడపల్లి పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఓపీ సేవలు పెంచాలని, సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కావాలన్నారు. ప్రసూతి సేవలు పెంచాలన్నారు. ఇక్కడ డీఐవో శ్రీనివాస్, డీపీవో రవీందర్, పీహెచ్‌సీ వైద్యుడు నరేశ్, సీహెచ్‌వో మహేందర్‌రెడ్డి తదితరులున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

జగిత్యాల రూరల్, జనవరి 16: జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన ములాసపు శ్రీనివాస్ ఇటీవల మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబాన్ని గురువారం జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత–సురేశ్ పరామర్శించారు. అలాగే, గ్రామానికి చెందిన కొత్తపెల్లి పద్మ అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ప్యాక్స్ మాజీ చైర్మన్ సదాశివరావు, నాయకులు ఆనందరావు, ప్రవీణ్, శేఖర్ ఉన్నారు.

కథలాపూర్, జనవరి 16: కథలాపూర్ మండలం గంభీర్‌పూర్ గ్రామానికి చెందిన గుంటుక పరశురాములు ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, నాయకులు జవ్వాజి చౌదరి, పులి హరిప్రసాద్, గుంటుక మనోహర్, తదితరులున్నారు.

జగిత్యాల పట్టణాభివృద్ధికి కృషి

జగిత్యాల, జనవరి 16: జగిత్యాల పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని 6, 7, 8వ వార్డుల్లో రూ. కోటి 5 లక్షలతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ చిరంజీవి, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్లు ప్రేమలత–సత్యం, రేణుక–మొగిలి, మలవ్వ–తిరుమలయ్య, కో ఆప్షన్ సభ్యుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

యువ రచయితకు జాతీయ పురస్కారం

రవళి

వెల్గటూర్, జనవరి 16: వెల్గటూర్ మండలం ముక్కట్రావుపేట గ్రామానికి చెందిన యువ రచయిత బ్రహ్మండ్లపల్లి రవళి జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికైంది. రవళి చిన్నప్పటి నుంచే కవితలు, కథలు రాస్తూ సాహిత్యం పట్ల మక్కువ పెంచుకుంది. కాగా, రవళి సాహిత్య రంగంలో చేస్తున్న సేవలకు గానూ తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డు, వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయేట్రీ అకాడమీ ఆధ్వర్యంలో ప్రదానం చేసే యువ తేజం జాతీయ యువ ప్రతిభా పురస్కారానికి ఎంపికైంది. ఈనెల 21న విజయవాడలో జరిగే కార్యక్రమంలో రవళి పురస్కారం అందుకోనున్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి

గంగమ్మ (ఫైల్)

కోరుట్ల రూరల్, జనవరి 16: మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన సీపెల్లి గంగమ్మ(109) అలియాస్ హోటల్ గంగమ్మ బుధవారం రాత్రి మృతి చెందింది. గంగమ్మకు ఐదుగురు కూతుళ్లు, ముగ్గురు కుమారులు ఉన్నారు. కాగా, గంగమ్మ ప్రార్థివ దేహాన్ని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు, ప్రజాప్రతినిధులు సందర్శించి నివాళులర్పించారు.

దరఖాస్తుల ఆహ్వానం

విద్యానగర్, జనవరి16: కరీంనగర్‌లోని ప్రభుత్వ మెడికల్ కళా శాలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులను డీఎంఈ ఆదేశాల మేరకు కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీ చేస్తున్నామని, ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు సంబంధిత ఒరిజనల్ సర్టిఫికెట్స్, రెండు సెట్ల జిరాక్స్ పత్రాలతో వాక్‌ఇన్ ఇంటర్వ్యూ కోసం ప్రభుత్వ వైద్య కళా శాల కొత్తపల్లిలో హాజరుకావాలని సూచించారు.

21 నుంచి లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు

పెగడపల్లి, జనవరి 16: మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపికకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన గ్రామ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని, పైరవీలకు తావు లేకుండా అర్హులకే అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ రవీందర్, ఎంపీవో మహేందర్, ఏవో శ్రీకాంత్, ఏఈ శంషేర్‌అలీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులకు భూమి పూజ

ఆలయ నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న విప్ లక్ష్మణ్‌కుమార్

వెల్గటూర్, జనవరి 16: మండల కేంద్రంలోని పెద్ద వాగు సమీపంలో అయ్యప్ప ఆలయ నిర్మాణ నిర్మాణ పనులకు పెండ్యాల బాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గురువారం స్థానికులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థపతి వెంకటేశ్వర్లు, ఎండోమెంట్ డీఈఈ రఘునందన్, కాళేశ్వరం లింక్–2 డీఈఈ నర్సింగరావు, నాయకులు పొనుగోటి రామ్మోహన్‌రావు, తాటిపర్తి శైలేందర్‌రెడ్డి, గూడ రాంరెడ్డి, గోలి రత్నాకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, చల్లూరి రాంచందర్‌గౌడ్, నాయకులు జీరెడ్డి మహేందర్‌రెడ్డి, మేర్గు మురళి, బోడకుంటి రమేశ్, గాజుల సతీశ్, బందెల ఉదయ్, మేర్గు నరేశ్, అనుమాల మంజుల, రంగు తిరుపతి, అయ్యప్ప సేవా సమితి సభ్యులు తిప్పర్తి చంద్రమౌళి, పెద్ది శ్రీనివాస్, నరేశ్, రామస్వామి, రమణ, పెద్దూరి భరత్, జగదీశ్వర్‌గౌడ్, సురేశ్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల వివరాలు సేకరణ

సారంగాపూర్, జనవరి 16: రేచపల్లి, రంగపేట గ్రామాల్లో గురువారం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఎంపీడీవో చౌడారపు గంగాధర్ సేకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సర్వశ్రేష్ఠ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల, జనవరి 16: పట్టణంలోని 33 వార్డుల్లో గురువారం రేషన్ కార్డుల కోసం అర్హుల ఎంపికకు వార్డు అధికారులు సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా వార్డుల్లో రేషన్ కార్డుల కోసం ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వివరాలు నమోదు చేశారు. ఇక్కడ కౌన్సిలర్లు, వార్డు అధికారులు ఉన్నారు.

స్ట్రీట్ వెండర్స్ యాక్ట్ అమలు చేయాలి

కోరుట్ల, జనవరి 16: జిల్లాలోని మున్సిపాలిటీల్లో స్ట్రీట్ వెండర్స్ యాక్ట్ అమలు చేయాలని జాతీయ చిరువ్యాపారుల సమాఖ్య పట్టణాధ్యక్షుడు షాహెద్ మహ్మద్ షేక్ పేర్కొన్నారు. పట్టణంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఈ యాక్ట్ అమలు చేయాలని అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. స్ట్రీట్ వెండర్స్ సర్వే నిర్వహించి గుర్తింపు కార్డులు, అర్హులకు రుణ సదుపాయం, స్వనిధి పథకం అమలు చేయాలని కోరారు. ఆయన వెంట చిరు వ్యాపారుల సంఘం ప్రతినిధులు జాను, సుభాన్, హైమద్, ముసావీర్ ఉన్నారు.

జెండా గద్దె కూల్చివేత

పెగడపల్లి, జనవరి 16: పెగడపల్లి మండలం బతికపల్లి గ్రామంలో బీఎస్పీ జెండా గద్దెను గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేసినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ మేరకు పార్టీ నాయకులు నక్క గంగాధర్, కొత్తూరి శంకరయ్య, చిర్ర శంకర్, బిరుదుల లక్ష్మణ్, పెంట మల్లేశం, సీపెల్లి బాబు, తిరుపతి, రాజు గురువారం ఎస్ఐ రవికిరణ్‌కు ఫిర్యాదు చేశారు.

మందులు అందుబాటులో ఉంచాలి

ఆరోగ్య మందిర్ ఎదుట జిల్లా మాతా శిశు ఆరోగ్య అధికారి జైపాల్‌రెడ్డి

కొడిమ్యాల, జనవరి 16: ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో 105 రకాల మందులు అందుబాటులో ఉంచాలని జిల్లా మాతా శిశు ఆరోగ్య అధికారి జైపాల్‌రెడ్డి వైద్య సిబ్బందికి సూచించారు. కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ, దవాఖానను ఈ నెల 24న జాతీయ క్వాలిటీ అస్యూరెన్స్ ఢిల్లీ టీం సందర్శిస్తున్న సందర్భంగా పరిసరాలు శుభ్రంగా ఉంచాలన్నారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. ప్రతి రోజూ టీ హబ్‌కు పరీక్షల నిమిత్తం ఎన్ని శాంపిళ్లు పంపారో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నరేశ్, పరమేశ్వరి,